ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 04.02.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ సాధనే తమ ప్రభుత్వ లక్ష్యమని, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
2. దేశంలో ప్రస్తుతం 300 మొబైల్ తయారీ యూనిట్లు ఉన్నాయని, 12 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో దేశానికే ఆదర్శంగా నిలిచేలా కుల గణన సర్వే-2024ను రూపొందించినట్టు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తెలియజేశారు.
4. ఢిల్లీ అసెంబ్లీ పరిధిలోని మొత్తం 70 నియోజకవర్గాలకు రేపు పోలింగ్ జరగనుంది.

----------------------

**PM-MOTION OF THANKS**

గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో

ఆత్మవిశ్వాసం నింపిందన్నారు. వికసిత్ భారత్ సాధనే తమ ప్రభుత్వ లక్ష్యమని, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని ప్రధానమంత్రి చెప్పారు.

--------------బైట్-------------

దేశ వ్యాప్తంగా పేదల కోసం 12 కోట్లకుపైగా మరుగుదొడ్లు కట్టించామని ప్రధానమంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద 12 కోట్ల మంది పేదలకు తాగు నీటి నల్లా కనెక్షన్లు అందజేశామన్నారు. నగదు బదిలీ ద్వారా నేరుగా ప్రజలకే ఇప్పుడు సొమ్ము అందుతోందని, ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది తమ నినాదమని మోదీ తెలిపారు. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచామని, పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించామని చెప్పారు. అసలైన లబ్దిదారలను గుర్తించడం ద్వారా 3 లక్షల కోట్ల రూపాయలను ఆదా చేయగలిగామని ప్రధాని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందని ప్రధానమంత్రి తెలిపారు. తాము అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర 400 రూపాయలు ఉండేదని, తమ ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును 40 రూపాయలకే పంపిణీ చేశామని, తద్వారా దేశ ప్రజలకు 20వేల కోట్ల రూపాయలు ఆదా అయిందని ప్రధానమంత్రి చెప్పారు. 12 లక్షల రూపాయల వరకు ఎలాంటి ఆదాయపు పన్ను లేకుండా చేస్తూ తమ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విధానం ద్వారా మధ్య తరగతి ప్రజలకు మేలు చేకూరుతుందని ప్రదానమంత్రి చెప్పారు.

**NSD**

----------------------

**VAISHNAW- MOBILE MANUFACTURING**

గత పది సంవత్సరాల్లో మొబైల్ ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ గణనీయమైన పురోగతిని సాదించిందని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. 2014లో కేవలం 2 మొబైల్ తయారీ యూనిట్లు మాత్రమే ఉండేవని దేశంలో ప్రస్తుతం 300 యూనిట్లు ఉన్నాయని వెల్లడించారు. 2014లో మొబైల్ ఫోన్ల తయారీ సామర్ధ్యం 18 వేల 900 కోట్ల రూపాయల విలువగా ఉండగా ప్రస్తుతం 4 లక్షల 22 వేల కోట్లకు చేరిందని తెలిపారు. ఈ రంగంలో ఎగుమతులు ఒక లక్ష 29 వేల కోట్లకు చేరినట్లు వెల్లడించారు. మొబైల్ ఫోన్ తయారీ రంగం నుంచి 12 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు.

**NSD**

-----------------------------------

**LS-FDIs**

ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం తొలి అర్ధభాగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం 26 శాతం పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్ నాటికి 42.1 బిలియన్ అమెరికా డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయని, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్ సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

**NSD**

-----------------------------------

**MAHAKUMBH - YOGI**

ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో గత 22 రోజుల్లో 38 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్య

నాథ్ తెలిపారు. మౌని అమవాస్య నాడు జరిగిన తొక్కిసలాట ఘటనలో కుట్రదారులను గుర్తించేందుకు తమ ప్రభుత్వం లోతుగా ధర్యాప్తు జరుపుతోందని చెప్పారు.

**NSD**

-----------------------------------

**ముఖ్యమంత్రి - అసెంబ్లీ**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో దేశానికే ఆదర్శంగా నిలిచేలా కుల గణన సర్వే-2024ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తెలియజేశారు. కులసర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దేశంలో బలహీన వర్గాలకు సంబంధించి సహేతుకమైన సమాచారం ఇప్పటివరకు లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని సుమారు 160 కోట్ల రూపాయలు ఖర్చు చేసి సైంటిఫిక్ సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి నివేదిక రూపొందించినట్లు తెలిపారు.

------------------**బైట్**----------------

అంతకుముందు జరిగిన కేబినేట్ సమావేశంలో ఆమోదం తెలిపిన తర్వాత అసెంబ్లీలో నివేదికను ప్రవేశపెట్టారు. ఈ అంశం మీద బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సభకు వివరణ ఇచ్చారు. ఈ కులసర్వే-2024పై అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. సర్వే నివేదికను అధికారిక వైబ్ సైట్ లో కూడా పెట్టారు.

**MSM**

-----------------------------------

**CASTE SURVEY**

బలహీన వర్గాల గురించి ఖచ్చితమైన సమాచారం లేకపోవడంతో రిజర్వేషన్లను అమలు చేయడంలో సవాళ్లు ఎదురవుతున్నాయని అన్నారు. భారత్ జోడో యాత్ర సమయంలో కులగణన చేస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిజ్ఞ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

**PN**

---------------------------

**DELHI POLLS**

ఢిల్లీ అసెంబ్లీ పరిధిలోని మొత్తం 70 నియోజకవర్గాలకు రేపు పోలింగ్ జరగనుంది. రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఒక కోటి 56 లక్షలకు పైగా ఓటర్లు 699 మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించనున్నారని, ఓట్ల లెక్కింపు శనివారం జరుగుతుందని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం 1.8 లక్షలకు పైగా సిబ్బందిని వినియోగించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటివరకు 220 కోట్ల రూపాయలకు పైగా అక్రమ నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఉచిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రేపు, కౌంటింగ్ రోజున ఎన్నికల సిబ్బందికి వీలుగా  ఉదయం నాలుగు గంటల నుంచి అన్ని మెట్రో రైళ్లు స్టేషన్ల నుంచి అందుబాటులో ఉంటాయి. ఉదయం ఆరు గంటల వరకు

ప్రతి 30 నిమిషాలకు అన్ని లైన్లలోను మెట్రో రైళ్లు నడుస్తాయి. అనంతరం మెట్రో సాధారణ సర్వీసులు కొనసాగుతాయి.

**NSD**

----------------------------------

**LS-PMFBY**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతుల 1.7 లక్షల కోట్ల రూపాయల క్లైమ్ లను పరిష్కరించామని ప్రభుత్వం తెలియజేసింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయంపై లోక్ సభలో లిఖిత పూర్వక సమాధానం ఇస్తూ ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి 32 వేల కోట్ల రూపాయలు రైతుల వద్ద నుంచి ప్రీమియంగా వసూలైందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 26వ తేదీ నాటికి 22 లక్షల మంది రైతులు గోధుమ పండించడం వల్ల, 76 లక్షల మంది ధాన్యం పండించడం వల్ల లబ్ది పొందారని మంత్రి తెలిపారు.

**NSD**

-------------------------------

**SINGHAL EP-I**
**04.02.2025**
**REV DELHI ELECTIONS-POLICE MCC**

Voting for the 70-member Delhi Assembly polls will take place tomorrow. All arrangements are **in place** for the smooth and safe conduct of the polling. The Election Commission has deployed more than 1.8 lakh personnel for the assembly elections. Talking to media in New Delhi today, Special Commissioner of Police Crime Branch, Devesh Chandra Srivastava

said that as per the instructions of the election commission, elaborate arrangements have been made. He added that the polling parties are moving to the respective booths.

**BYTE-DEVESH CHANDRA SRIVASTAVA**
**https://x.com/ANI/status/1886729104084623447**

Mr Srivastava also informed that in the last 24 hours, stringent actions were taken, preventive arrests happened, and action against inducements was done. He said that police have arrested 14 proclaimed offenders and 25 FIRs were registered. Mr Srivastava also said that four FIRs were registered against illegal meetings, manipulated videos on social media, and unauthorised rallies. He said that 340 persons were booked under different sections of the Bhartiya Nyay Sanhita, with 278 arrested in excise cases.

**BYTE-DEVESH CHANDRA SRIVASTAVA**
**https://x.com/ANI/status/1886729104084623447**

**cb/SAKLEN/1757**

**SINGHAL:: HC EPP**
**04.02.2025**
**PM-MOTION OF THANKS**

Prime Minister Narendra Modi today said that his government has taken slew of measures for the welfare of poor people which resulted in upliftment of 25 crore people from poverty. He said, it has been possible only because of this government's commitment, dedication and hardwork. He said, the government is working for development while adhering to fiscal prudence. The Prime Minister was replying to a discussion on motion of thanks on President’s Address to the joint houses of the Parliament in the Lok Sabha today.

Praising the President’ address, the Prime Minister said, it was inspiring and gave the government's efforts to Viksit Bharat more strength. Highlighting the initiatives taken by the government, the Prime Minister said, four crore houses have been provided to the poor people and 12 crore toilets have been built across the country which has eased the lives of crores of people especially women. He added that over 12 crore tap water connections have been provided to poor people under the Jal Jeevan Mission which reduced the spread of water-borne diseases significantly. He said, budgetary allocations for capital expenditure has witnessed massive

hike during his tenure and it has been raised to over 11 lakh 21 thousand crore rupees. He said, the government has brought transparency in the governance resulting in saving of crores of rupees. He said three lakh crore rupees were saved with identification of beneficiaries. He said, various steps have been taken to provide tax incentives to the middle class resulting in more savings in the past ten years. He said, recently the government has announced the income tax rebate upto 12 lakh rupees, which is a major step towards strengthening the finances of the middle class. The Prime Minister said that his government has increased the job opportunities for the youth of the country.

**<><><>Parliament Team/MAIL/ 1536**

**SINGHAL:: HC EP-I**
**04.02.2025**
**MAHAKUMBH - YOGI**

Uttar Pradesh Chief Minister Yogi Adityanath has said that the government will dwelve deep into the Mauni Amavasya incident in Maha Kumbh, and expose the conspirators. Talking to reporters, Mr Adiyanath said, the tragic incident was handled quickly by the administration. He said, in the last 22 days, 38 crore devotees have taken holy dip at Sangam.

**(S/B - Yogi Adityanath)**

**<><>DIPENDRA/AMAN/PRAYAGRAJ/1747 MAIL**

**SINGHAL EP-I**
**04.02.2025**
**VAISHNAW- MOBILE MANUFACTURING**

India has made significant progress in mobile and electronics manufacturing in the last 10 years. In a social media post, Electronics and IT Minister Ashwini said that there were only 2 mobile manufacturing units in 2014, today the country has over 300 units. Mr Vaishnaw said that the value of mobile phone manufacturing has grown substantially from 18 thousand 9 hundred crore rupees in financial year 2014, to 4 lakh 22 thousand crore rupees in FY 2024. He added that exports also crossed 1 lakh 29 thousand crore rupees. The Minister highlighted that mobile phone manufacturing in India has generated 12 lakh direct and indirect jobs in the

past decade. Mr Vaishnaw noted that the Make in India program is driving self-reliance, boosting production, and creating jobs.

**SAKLEN/1610**

**SINGHAL:: HC EPP**
**04.02.2025**
**LS-FDIs**

The inflow of Foreign Direct Investments, FDIs has registered an increase of 26 per cent during the first half of current fiscal when compared to the same period the previous year. As per the provisional estimates of the Reserve Bank of India, the FDI inflow reached to 42.1 Billion US dollars till September last year. Minister of State for Commerce and Industry, Jitin Prasada informed this to the Lok Sabha in a written answer today. He said that the inflow of FDIs has come down a little during 2022-23 and the inflow began increasing during the first half of the current fiscal. He added that 29 thousand 790 Million US Dollars foreign investment have flown in during the same time. **<><>**

**Parliament Team/ MAIL/ 1834 HRS**

**CASTE SURVEY:** Chief Minister Revanth Reddy presented the Social, Economic, Employment, Education, Political, and Caste Survey 2024 report in the Assembly today. In his statement in the House, the Chief Minister emphasised the lack of reliable data on weaker sections in the country has created challenges in implementing reservations. Revanth Reddy recalled that Congress leader Rahul Gandhi had pledged to conduct a caste census during Bharat Jodo Yatra. Keeping that promise, the new government passed a resolution in the Assembly to conduct survey immediately after coming to power. Revanth Reddy highlighted that Backward Classes (BCs) constitute 56 percent and said the Survey will serve as a model for the entire country," he added. PN 10

**LS-PMFBY:** The government today informed the Lok Sabha that the claims of farmers in the country under Pradhan Mantri Fasal Bima Yojana have been settled to an extent of over 1.72 lakh crore rupees. Union Minister of Agriculture and Farmers Welfare, Shivraj Singh Chouhan in a written reply stated that since the inception of the scheme, about 32 thousand crore rupees have been collected as premium from farmers till last year. In another written reply, the Minister also added that in 2024-25 till 26th January this year, over 22 lakh and over 76 lakh farmers have been benefitted by procuring wheat and paddy respectively. NSD8